RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ బుధవారం 10.12. 2025 సంపుటి : 03 సంచిక : 09 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Wednesday 10.12.2025 Volume:03 Issue 09 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

భారత్ ఫ్యూచర్ సిటీతో

## 13 లక్షల ఉద్యోగాలు

ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



4

## తెలంగాణ మట్టిలోనే చైతన్యం

6



- విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- నిరుపేదలకు సహాయం చేయడానికే ప్రాధాన్యం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో పెట్టుబడుల వెల్లువ..
- 2 రోజుల్లో 5.75 లక్షల కోట్లకు ఎంవోయూలు
- రెండోరోజు రూ.3.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యారన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

44 గంటల ముందే

## ప్రచారం బంద్

ఉల్లంఘిస్తే రెండేండ్ల జైలు

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం



6

## తొలి టీ20లో భారత్ రికార్డు విజయం

హార్దిక్ ఆల్‌రౌండ్ షో..

బౌలర్ల సమష్టి ప్రదర్శనతో సఫారీలు కుదేలు

6





## బీజేపీకి అనుకూలంగా సీఈసీ

- సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాల్లోనే మార్పు
- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకే బీజేపీ ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోంది
- ఓట్ల చోరీకి సంబంధించి తమవద్ద అనేక ఆధారాలు ఉన్నాయి
- దేశంలోని వ్యవస్థలు అన్నిటిపైనా ఆర్ఎస్ఎస్ ఆధిపత్యం
- ఓట్ల చోరీపై కేంద్రానికి రాహుల్‌గాంధీ మూడు ప్రశ్నలు

3

కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశ నం చేసేందుకే బీజేపీ సర్కారు ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందని విమర్శిం చారు. ఎన్నికల సంస్కరణలపై మంగళ వారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేశారని రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్య క్తంచేశారు. పథకం ప్రకారమే తప్పు చేసినా శిక్ష అనుభవించకుండా తప్పించుకునే అవకాశాన్ని ఈసీకి కల్పించారని ఆరోపిం చారు. ఓట్ల చోరీకి సంబంధించి తమవద్ద అనేక ఆధారాలు ఉన్నట్లు తెలిపారు.



పౌరసత్వం పొందక ముందే

## ఓటర్ల జాబితాలో పేరు

- సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు
- ఢిల్లీ పోలీసులకు కూడానోటీసులు
- కేసు విచారణ జనవరి 6కు వాయిదా



కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసు లు ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొంద డానికి మూడేం డ్ల ముందే అంటే 1980లో సోనియా గాంధీ ఓటు హక్కు పొందారని .. మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిన ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం చెప్పాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది. సోనియా గాంధీతోపాటూ ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది.సోనియాగాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేర్చారు.

2

## ఇండిగోకు డీజీసీఏ షాక్

- షెడ్యూల్‌లో 5శాతం కోత విధింపు
- కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం
- తొమ్మిదోరోజు కూడా వందల సంఖ్యలో విమానాల రద్దు
- ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు
- ఒక్క విమా నానికి సైతం అంతరాయం కలుగకూడదని డీజీసీఏ ఉత్తర్వుల్లో స్పష్టం




ఇండిగో సంక్షోభం ఇంకా కొనసాగు తూనే ఉన్నది. మంగళవారం తొమ్మిదో రోజు వందల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో ఇండిగోకు డైరె క్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ షాక్ ఇచ్చింది. ఎయిర్‌లైన్స్‌కు చెందిన శీతాకాలం షెడ్యూల్‌లో ఐదుశాతం కోత విధిస్తున్నట్లు తెలిపింది.

3

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 09

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ నాయకత్వం.. రాహుల్ గాంధీ నాయ కత్వం వర్ధిల్లాలి..జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేర్చారన్నారు.కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారన్నారు.ఆత్మబలిదానాలకు ముగింపు పలుకాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.సామాజిక తెలంగాణ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.



# బూరుగుపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో రోబోటిక్స్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్‌పై శిక్షణ

గంగాధర,జనోదయ డిసెంబర్ 09:

బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో 8వ మరియు 9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ పై విలువైన జ్ఞానం అందించారు. హైదరాబాద్‌కు చెందిన సోహం అకాడమీ బృందం కరీంనగర్ జిల్లాలో ఎంపిక చేసిన 10 పాఠశాలల్లో భాగంగా మన పాఠశాలను సందర్శించి రోబోటిక్ నాలెడ్జ్, క్రియేటివిటీ, వాటి తయారీ ప్రక్రియలపై ప్రాథమిక శిక్షణను అందించింది.హైదరాబాద్ నుండి వచ్చిన 12 మంది నిపుణుల బృందం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి రోబోలు ఎలా పనిచేస్తాయో, వాటిని ఎలా తయారు చేయవచ్చో ప్రత్యక్షంగా చూపించారు.అదే కార్యక్రమంలో శ్రీ చైతన్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ నుండి వచ్చిన మరో బృందం "మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ – బీసీ క్యాలెండర్ ఆక్టివిటీ " పై ప్రత్యేక శిక్షణ



నిర్వహించింది. ఈ శిక్షణలతో విద్యార్థుల్లో కంప్యూటర్ విద్య, కంప్యూటర్ అప్లికేషన్స్, డిజిటల్ కార్యకలాపాలపై అవగాహన పెరిగింది.కార్యక్రమంలో 12 మంది శిక్షణ బృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎలిగేటి మల్లికార్జున్, ఉపాధ్యాయులు మంజుల, మల్లీశ్వరి, రాజయ్య, లత, రజిత పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి




-సీఐ శశిధర్ రెడ్డి-

జనోదయ, మందమర్రి డిసెంబర్ 9:



గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం సర్కిల్ పరిధిలోని చిర్రకుంట, పులిమడుగు, గుడిపెల్లి, వెంకటాపూర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 17న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, స్వేచ్ఛగా, నిర్భ యంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సురక్షిత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ పని చేస్తుందని భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి, అశాంతి సృష్టించే చర్యలు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం, ద్వేష పూరిత పోస్టులు పంపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో సర్కిల్‌లోని మందమర్రి, రామ కృష్ణాపూర్, కాసిపేట్, దేవాపూర్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అల్లి రాజేందర్

జనోదయ, మందమర్రి డిసెంబర్ 9:

మెదక్ పట్టణంలో నిర్వహించిన సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా ఉద్యమిస్తూ యూనియన్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తున్నారు. యూనియన్‌కు చేసిన సేవలను గుర్తించిన యూనియన్ రాష్ట్ర బాధ్యులు మహాసభల్లో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మ కంతో




అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల హక్కుల సాధనలో రాజీలేని పోరాటాలు నిర్వహించి యూనియన్ బలోపేతానికి పాటు పడతానన్నారు. ఇదిలా ఉండగా యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన రాజేందర్ ను బ్రాంచ్ అధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి అభినందించారు.

# పౌరసత్వం పొందక ముందే ఓటర్ల జాబితాలో పేరు

- సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు
- ఢిల్లీ పోలీసులకు కూడానోటీసులు
- కేసు విచారణ జనవరి 6కు వాయిదా

**ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే అంటే 1980లో సోనియా గాంధీ ఓటు హక్కు పొందారని .. మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిన ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం చెప్పాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది. సోనియా గాంధీతోపాటూ ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది.సోనియాగాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ ఏడాది సెప్టెంబర్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు సరైన ఆధారాలు లేవని ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో కోర్టు తీర్పును సవాల్ చేస్తూ న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు పౌరసత్వం రాకముందే ఓటర్ల జాబితాలో పేరు ఉండటంపై వివరణ ఇవ్వాలని సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు పంపింది. అనంతరం కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది (2026) జనవరి 6కు వాయిదా వేసింది.ఇటలీలో జన్మించిన సోనియా గాంధీ 1968లో రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని అధికారికంగా స్వీకరించారు. అయితే, పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఉంది. అయితే, ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరైంది.

**కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే అంటే 1980లో సోనియా గాంధీ ఓటు హక్కు పొందారని .. మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిన ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం చెప్పాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది.**



# గ్రామాభివృద్ధే ధ్యేయం

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**లింగంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఈటవేణి శ్రీనివాస్**

జనోదయ, గంగాధర ,డిసెంబర్ 09 :



కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని లింగంపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న ఈటవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని తాము సంకల్పించినట్లు తెలిపారు. ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు.గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేసిన ఆయన, గల్లీ గల్లీ తిరుగుతూ వృద్ధులు, మహిళలు, యువతను ప్రత్యక్షంగా కలిసి తమ అభిప్రాయాలను తెలుసుకున్నారు. "నేను కేవలం పదవి కోసం రాలేదు.. మన ఊరి ప్రగతి కోసం, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి ఈ పోటీలోకి వచ్చాను," అని పేర్కొన్నారు.తాను ఎన్నికైన పక్షంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించి, గ్రామ అభ్యున్నతికి మీ ఓటు కీలకమని స్పష్టం చేశారు.



# ఇండిగోకు డీజీసీఏ షాక్

- షెడ్యూల్‌లో 5శాతం కోత విధింపు
- కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం
- తొమ్మిదోరోజు కూడా వందల సంఖ్యలో విమానాల రద్దు
- ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు




**ఢిల్లీ:** ఇండిగో సంక్షోభం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. మంగళవారం తొమ్మిదో రోజు వందల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో ఇండిగోకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ షాక్ ఇచ్చింది. ఎయిర్‌లైన్స్‌కు చెందిన శీతాకాలం షెడ్యూల్‌లో ఐదుశాతం కోత విధిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనూ ఇండిగో అంశాన్ని సభ్యులు లేవనెత్తారు. ఎయిర్‌లైన్స్‌పై చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కంపెనీ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం ఇండిగో రోజుకు సుమారుగా 2,200 విమానాలను నడుపుతున్నది. ప్రస్తుతం విమానాల సంఖ్య 110 వరకు తగ్గనున్నది. విమానాల షెడ్యూల్‌లో 5శాతం కోత విధించిన విషయాన్ని ఎయిర్‌లైన్స్‌కు డీజీసీఏ సమాచారం అందించింది. తగ్గించే విమానాల జాబితాను సైతం సిద్ధం చేస్తున్నారు. నవంబర్ శీతాకాల షెడ్యూల్ ప్రకారం.. వారానికి 15,014 డిపాశ్చర్ విమానాలు.. మొత్తం 64,364 విమానాలకు విమానాయన సంస్థ ఆమోదం పొందినట్లుగా డీజీసీఏ ఇండిగోకు జారీ చేసిన అధికారిక నోటీసుల్లో పేర్కొంది. అయితే, ఆపరేషనల్ డేటా ప్రకారం.. ఇండిగో 59,438 విమానాలను మాత్రమే నడిపించింది. నవంబర్‌లో ఎయిర్‌లైన్స్ 951 విమానాలను రద్దు చేసింది. నోటీస్ ప్రకారం.. ఈ ఏడాది వేసవికాలం షెడ్యూల్‌తో పోలిస్తే శీతాకాల షెడ్యూల్‌లో 6శాతం పెంచుకునేందుకు అనుమతి పొందింది. దాంతో 403 విమానాలను ఉపయోగించుకునే వీలు కల్పించింది. ఇండిగో అక్టోబర్ 339 విమానాలను, నవంబర్ 344 విమానాలను మాత్రమే నడపగలిగింది. గతేడాది శీతాకాలం షెడ్యూల్‌తో పోలిస్తే ఎయిర్‌లైన్స్ తన డిపాశ్చర్స్‌ను 9.66శాతం.. ఈ ఏడాది వేసవి షెడ్యూల్‌తో పోలిస్తే 6.05 శాతం పెంచిందని.. కానీ, షెడ్యూల్‌ను సమర్థవంతంగా నిర్వహించలేకపోయిందని పేర్కొంది. కంపెనీ షెడ్యూల్‌ను 5శాతం తగ్గించుకోవాలని.. ముఖ్యంగా అధిక డిమాండ్, ఫ్రీక్వెన్సీ ఉన్న విమానాలపై దృష్టి పెట్టాలని సూచించింది. ఏ రూట్‌లోనైనా ఒక్క విమానానికి సైతం అంతరాయం కలుగకూడదని డీజీసీఏ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**జనోదయ, మందమర్రి డిసెంబర్ 9:** కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ 69వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళ వారం సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని, ఒక ప్రాంతంలో పార్టీకి నష్టం జరుగుతున్నదని తెలిసి తెలంగాణ ఇచ్చిన గొప్ప తల్లి సోనియా గాంధీ అని వారు అన్నారు. తెలంగాణ కోసం1400 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే చలించి తెలంగాణ ఇచ్చిన దేవత అని, ప్రధాన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని ఆమె సేవలను కొనియాడారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ఎండి పాషా, మంకు రమేష్, మంద తిరుమల్ రెడ్డి, మాయ తిరుపతి, గోగుల రాజయ్య, ఎండి సుకుర్, కనకం రాజు, బుర్ర ఆంజనేయులు, బూడిద శంకర్, జమాల్పూర్ నర్సోజి, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, వడ్లూరు సునీల్ కుమార్, రాయబారపు కిరణ్, వెంకటేష్, సామ్యూల్, కిరణ్, లక్ష్మణ్, రాజేష్, శ్రీనివాస్, షరీఫ్‌లు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో వ్యాపారస్తుల బంద్ విజయవంతం

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 9:** బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం మెయిన్ బజార్ రోడ్డు విస్తరణ పనులకు నిరసనగా వ్యాపారులు ఇచ్చిన బంద్ పిలుపు విజయవంతమైనది. మున్సిపల్ అధికారులు మెయిన్ బజార్ ప్రాంతంలో రెండు వైపులా కలుపుకొని 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపడతామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో వ్యాపారస్తులు నిరసన వ్యక్తం చేస్తూ బంద్ పాటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యాపారస్తుల బంద్






ప్రభావంతో దుకాణాలు తెరుచుకోలేదు. మెయిన్ బజార్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా మారింది. కొంత కాలంగా మున్సిపల్ అధికారులు రోడ్డు విస్తరణ పేరిట భయపెడుతున్నారని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ వ్యాపారాలను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులను కుదించి తమ వ్యాపారాలకు ఇబ్బందులు లేకుండా చూస్తే తప్ప రోడ్డు విస్తరణ పనులను జరగనివ్వమని వ్యాపారస్తులు స్పష్టం చేశారు.

# ఆర్ బి ఎస్ కేలో ఉచిత వైద్యం అందించాలి

**తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్**

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 9:** రాష్ట్రీయ బాల స్వస్తియా కార్యక్రమం (ఆర్. బి.ఎస్.కె) ఎన్.హెచ్.ఎం నేషనల్ హెల్త్ మిషన్ కేంద్ర ప్రభుత్వం ద్వారా నడుస్తున్న పథకంలో అప్పుడే పుట్టిన శిశువు నుండి 18 సం,, వయసు ఉన్న బాల బాలికలకు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడి కేంద్రం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఈ పథకం ద్వారా పుట్టుకతో వచ్చే వ్యాధులు, విటమిన్ లోపాలతో వచ్చే వ్యాధులు, అంగవైకల్యంతో వచ్చే వ్యాధులు, బాల్యంలో వచ్చే ఎదుగుదల వ్యాధులు ఈ నాలుగు రకాలకు సంబంధించిన 30 రకాల వ్యాధులకు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలకు రెగ్యులర్‌గా హెల్త్ చెక్ అప్ చేస్తూ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించాల న్నారు. పుట్టుకతో వచ్చే వ్యాధులలో భాగంగా తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు ఆదివాసి గిరిజన ప్రాంతంలో, గిరిజన జిల్లాలలో రక్తక్షీణిత వ్యాధులు రోజురోజుకు పెరుగు తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యులు పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రక్త హీనత, పౌష్టిక ఆహార లోపమని చెప్పి చేతులు దులుపుకుంటున్నారనీ మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనీ కోల్ బెల్ట్ ప్రాంతాలలో ఈ వ్యాధి ఎక్కువగా ఉన్నందున ప్రతి రక్త క్షీణిత కల వారికి తలసేమియా సికిల్ సెల్ సంబంధించిన హెచ్పిఎల్సి చేసి వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు. తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో దాదాపు 2000 పైన మంది ఉన్నారు. వీరందరికీ హైడ్రాక్స్ యూరియా, సోడామెంట్, పెయింటిడ్స్ తో పాటు సప్లమెంటరీ డ్రగ్స్ ఉచితంగా అందించాలనీ కోరారు. ప్రతి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పథకము ద్వారా వైద్యం అందిస్తూ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంకులో బ్లడ్ కాంపోనెంట్స్ లైసెన్స్ తీసుకొని ఎర్ర రక్త కణాలు ఎక్కించాలన్నారు. వైద్య సౌకర్యాల



కొరకై జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ వైద్యాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధి కారులు స్పందించి వ్యాధిగ్రస్తులకు వైద్య సౌకర్యాలు మెరుగుపరచి అవసరమైన టాబ్లెట్లు ఉచితంగా అందించడంతో పాటు రక్తం మార్పిడి సౌకర్యాలు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించాలని కోరారు. ఆర్బిఎస్కె పథకంలో ఉన్న 30 రకాల వ్యాధుల పట్ల ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించి పరిచి ఉచిత వైద్యం అందించాలని, లేకుంటే తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామనీ స్పష్టం చేశారు.

# సదరం క్యాంపులో సౌకర్యాలు కల్పించాలి

**విహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ**

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 9:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న సదరం క్యాంపులో వికలాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో డిఆర్డిఏ పిడి ఎస్ కిషన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సదరం క్యాంప్ కు వచ్చే దివ్యాంగులకు త్రాగునీరు సౌకర్యం, టెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. క్యాంపుకు వచ్చిన దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, దివ్యాంగులందరికీ యుడిఐడి ఇవ్వాలని, కింది గదుల్లో వికలాంగుల సౌకర్యార్థంకు శిబిరం నిర్వహించాలని, అర్హులైన దివ్యాంగులకు సర్టిఫికెట్ రెన్యువల్ లేకుండా




లైఫ్ టైమ్ సర్టిఫికెట్‌లు మంజూరు చేయాలన్నారు. క్యాంపునకు వస్తున్న దివ్యాంగులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని, యూడిఐడి కార్డు రాని దివ్యాంగులందరికీ కార్డులు అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో విహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ బివి అప్పారావు, నస్పూర్ మండల అధ్యక్షులు కంచర్ల సదానందం, హాజీపూర్ మండల అధ్యక్షులు చిప్పకుర్తి సురేష్, మంచిర్యాల పట్టణ నాయకులు పోసివేని రవిలు పాల్గొన్నారు.

# బీజేపీకి అనుకూలంగా సీఈసీ

- సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాల్లోనే మార్పు
- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకే బీజేపీ ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోంది
- ఓట్ల చోరీకి సంబంధించి తమవద్ద అనేక ఆధారాలు ఉన్నాయి
- దేశంలోని వ్యవస్థలు అన్నిటిపైనా ఆర్ఎస్ఎస్ ఆధిపత్యం
- ఓట్ల చోరీపై కేంద్రానికి రాహుల్‌గాంధీ మూడు ప్రశ్నలు

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకే బీజేపీ సర్కారు ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందని విమర్శించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేశారని రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. పథకం ప్రకారమే తప్పు చేసినా శిక్ష అనుభవించకుండా తప్పించుకునే అవకాశాన్ని ఈసీకి కల్పించారని ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమవద్ద అనేక ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. అందులో మొదటి ప్రశ్న.. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది..? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా..? రెండో ప్రశ్న.. ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న వేళ ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? మూడో ప్రశ్న.. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి..? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా..? ఈ మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారిక బీజేపీకి అనుకూలంగా ఈసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని చెప్పారు. హర్యానా ఓటర్ల జాబితాలో



బ్రెజిల్‌కు చెందిన మోడల్‌కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని మళ్లీ గుర్తుచేశారు. మరోవైపు ఆర్ఎస్ఎస్ పైనా రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందని విమర్శించారు. దేశంలోని వ్యవస్థలు అన్నిటిపైనా ఆర్ఎస్ఎస్ ఆధిపత్యం చూపిస్తోందని మండిపడ్డారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో

# టీఎన్జీవో నాయకులు



**జనోదయ,మంచిర్యాల,డిసెంబర్ 9** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో బాగంగా మంచిర్యాల జిల్లా ఐడిఓసిలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విశిష్ట అతిథులుగా మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ , అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) పి.చంద్రయ్య గారు పాల్గొన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేశారు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ,కార్యదర్శి భూముల రామ్మోహన్ , కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య , అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ,మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి ,రామ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు కుమార్ , గంగారం తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఫ్యూచర్ సిటీతో
# 13 లక్షల ఉద్యోగాలు

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

- 13,500 ఎకరాల్లో భవిష్యనగరం
- 9 లక్షల జనాభాకు ఆవాసం
- ఆరు అర్బన్ జిల్లాలుగా ఏర్పాటు






**జనోదయ : హైదరాబాద్**

దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్న ఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్ టెయిన్మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరింటిని నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు చెప్పారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణ రంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్ర మాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి. ఎంటర్ టెయిన్మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ )లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హెూటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యా ధునిక రవాణా వ్యవస్థను ఏర్పా టు చేస్తాం. అర్భ న్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కని పిస్తుంది. వన్ తారా వన్య ప్రాణుల సంరక్షణ కేం ద్రాన్ని ఏర్పా టు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయి.

## లైఫ్ సైన్సెస్ రంగంలో
## రూ.63 వేల కోట్ల పెట్టుబడులు

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పరిశ్రమల అనుకూల విధానాల వల్ల గడచిన రెండేళ్లలో ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.63 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో మంగళవారం నాడు ఫ్యూచర్ సిటీపై జరిగిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రసంగించారు. తెలంగాణా గ్లోబల్ వ్యాక్సిన్స్ కేంద్రంగా గా అవతరించిందని ఆయన వివరించారు. కరోనా సమయంలో ప్రపంచం మొత్తానికి తాము అండగా నిలిచామని తెలిపారు. వంద బిలియన్ డాలర్ల విలువైన 2,000 ఫార్మా కంపెనీలు రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రపంచంలో పది పెద్ద ఫార్మా కంపెనీల్లో 8 తెలంగాణాలో ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వాల తీసుకున్న నిర్ణయాలను, విధానాలను కొనసాగిస్తూ పారిశ్రామిక రంగానికి ఏ ఆటంకాలు లేకుండా చూస్తున్నట్టు శ్రీధర్ బాబు చెప్పారు. గత 30 ఏళ్లుగా పాత ప్రభుత్వాలు అమలు చేసిన విధానాల కొనసాగింపు జరుగుతోందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఇండస్ట్రీ పెద్దల భాగస్వామ్యంతో నిపుణులైన వర్క్ ఫోర్స్ ను తయారు చేస్తామని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కూడా పరిశ్రమల భాగస్వామ్యంతోనే ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. అందులో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ రెండు బ్యాచ్‌ల విద్యార్థులకు శిక్షణనిచ్చి ఉద్యోగావకాశాలు కల్పించిందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్తు కొరత లేకుండా కొత్త గ్రీన్ ఎనర్జీని పాలసీని తమ ప్రభుత్వం రూపొందించిందని శ్రీధర్ బాబు తెలిపారు.

---

### పదో తరగతి పరీక్షల
# షెడ్యూల్ విడుదల

**ఒక్కో పరీక్షకు నాలుగు రోజులు గ్యాప్**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అన్ని సాధారణ అకడమిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొంది. ఆబ్జెక్టివ్ టైప్ (పార్ట్-బి) ప్రశ్నలకు చివరి 30 నిమిషాల్లోనే సమాధానాలు రాయాలని స్పష్టం చేసింది. ఇక ఫిజిక్స్, బయాలజీ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే జరుగుతాయని తెలిపింది. చివరి 15 నిమిషాల్లోనే పార్ట్ బి ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుందని పేర్కొంది.

**పరీక్ష తేదీల షెడ్యూల్**

మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు)
మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్ (హిందీ)
మార్చి 23న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 28న గణితం
ఏప్రిల్ 2న భౌతిక శాస్త్రం
ఏప్రిల్ 7న జీవశాస్త్రం
ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్
ఏప్రిల్ 15న OSSC మెయిన్ లాంగ్వేజ్ పేపర్
ఏప్రిల్ 16న OSSC మెయిన్ లాంగ్వేజ్ పేపర్

**ఒక్కో పరీక్షకు నాలుగు రోజుల గ్యాప్**

ఈ సారి పరీక్ష తేదీల షెడ్యూల్లో అధికారులు స్వల్ప మార్పులు చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య ఒకట్రెండు రోజులు విరామం ఇవ్వనున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సీబీఎస్ఈ పరీక్షల్లోనూ ఇదే తరహా వ్యవధి ఇస్తున్నారు. దీంతో మన దగ్గర సైతం ఇదే పద్ధతి అనుసరించాలని నిర్ణయించారు. కొన్ని పరీక్షలకు ఒక రోజు.. మరి కొన్ని పరీక్షలకు రెండు రోజుల గ్యాప్ రానున్నది. అయితే పరీక్షల మధ్యలో రంజాన్, ఉగాది, మహావీర్ జయంతి, శ్రీరామనవమి వంటి పండుగలు రానున్నాయి.

---

# సాధారణ స్థితికి విమాన సేవలు

**ప్రకటించిన ఇండిగో**
**క్షమాపణలు చెబుతూ వీడియో విడుదల చేసిన సీఈవో ఎల్బర్స్**

సంక్షోభంపై ఇండిగో సంస్థ మంగళవారం కీలక ప్రకటన చేసింది. విమాన సేవలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. విమానాలను సర్దుబాటు చేశామని, వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. విమానాలన్నీ క్రమం తప్పకుండా నడుస్తాయని కంపెనీ తెలిపింది. విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికుల లగేజీని వారికి అప్పగించామని.. మిగతా లగేజీని డెలివరీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పింది. మంగళవారం కంపెనీ 1800 విమానాలను నడుపుతుందని ఇండిగో తెలిపింది. బుధవారం నుంచి 1900 విమానాలను నడిపేందుకు ప్లాన్ చేసింది. ఆన్ టైమ్ పని తీరు సైతం సాధారణ స్థితికి చేరుకుందని ఇండో పేర్కొంది. ప్రయాణికుల కోసం పూర్తి రీఫండ్ ప్రక్రియను ఎయిర్‌లైన్ ఆటోమేటెడ్ విధానంలోకి మార్చింది. కంపెనీ వెబ్‌సైట్‌లో ఒక సాధారణ ప్రక్రియ ద్వారా పూర్తి చేయవచ్చని తెలిపింది. ప్రయాణికులు తప్పనిసరిగా ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందుగా వెబ్‌సైట్‌లో విమానం లెటెస్ట్ అప్‌డేట్‌ను తనిఖీ చేయాలని ఇండిగో విజ్ఞప్తి చేసింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యంపై కంపెనీ విచారం వ్యక్తం చేసింది. ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభం తర్వాత విమానయాన సంస్థ మళ్లీ తన కాళ్లపై నిలబడిందని తెలిపారు. తమతో పాటు ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్నారని.. వారికి కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరుతున్నట్లు పేర్కొన్నారు. విమాన ప్రయాణం అందం ఏంటంటే.. ఇది ప్రజలు, భావోద్వేగాలు, ఆశయాలను ఒకే చోటకు చేర్చుతుంద న్నారు.



ప్రయాణికులంతా వివిధ కారణాలతో ప్రయాణిస్తుంటారని.. కానీ ఇందులో వేలాది మంది తమ ప్రయాణాలను కొనసాగించలేకపోయారని.. ఇం దుకు హృదయపూర్వక క్షమాపణలు కోరుతున్నాన న్నారు. తాము విమానాల రద్దును నివారించలేకపోయా మని.. తమ ఇండిగో బృందం కష్టపడి పని చేస్తుందని హామీ ఇస్తున్నామన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం తమ ప్రధాన ప్రాధాన్యత అన్నారు. ప్రతిరోజు పెద్ద ఎత్తున రీఫండ్‌లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విమానాశ్రయాలలో చిక్కుకున్న లగేజీని ప్రయాణీకుల ఇండ్లకు డెలివరీ అవుతోందని.. మిగతా లగేజీని సైతం త్వరలో కస్టమర్ల ఇళ్లకు డెలి వరీ చేస్తారన్నారు. కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉన్నామని.. సంక్షోభం ఉన్నప్పటికీ తమ సేవలను వినియోగించుకుంటున్నారని.. విమానాలను బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. ఇది తమకు ప్రోత్సాహకరంగా ఉందని.. తాము తప్పుల నుంచి పాఠాలను నేర్చుకున్నామన్నారు. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో క్షుణ్ణం గా అధ్యయనం చేస్తున్నామని.. ప్రభు త్వానికి తాము పూర్తిగా సహకారం అందిస్తున్నానని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో క్షమాపణలు స్వీకరించి.. తమకు మద్దతు ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు చెబుతున్నానని చెప్పుకొచ్చారు.

---

### పశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

**సిఐ రామకృష్ణారెడ్డి**



**: కోదాడ:** నడిగూడెం మండలం, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో సిరిపురం, వల్లపురం గ్రామాలలో కావాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. మండలంలో ఎవరైనా అల్లర్లు సృష్టించిన గొడవలు చేసిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన అటువంటి వ్యక్తుల పైన చట్టరీత్య చర్యలు తీసుకో వటం జరుగుతుందని, అని గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన తెలియచేశారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

**జనోదయ,భీమారం, డిసెంబర్ 9**

మంచిర్యాల జిల్లా భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి సోమవారం రోజున ముదిరాజ్ కాలనీ, పెరకగూడెం వాడల్లో గడపగడప తిరుగుతూ (బ్యాట్) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, చెన్నూరు శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో భీమారం గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మీ ముందుకు వస్తున్నట్టు, భీమారంలో స్థానికంగా ఉంటూ 14 వార్డులను అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయిలో భీమారానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో సందెల తిరుపతి, బొంతల రాజ్ కుమార్, పూసల రమేష్, కోడిపుంజుల శ్యామ్ పాల్గొన్నారు.



## ఐకెపి పీపీసీ సెంటర్ల ఆకస్మిక తనిఖీ డిఆర్డిఓ ఎస్ కిషన్



**జనోదయం, జైపూర్,డిసెంబర్ 09**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని రామారావు పేటలో డిఆర్డిఓ ఎస్ కిషన్ రామారావు పేట ఐకెపి పీపీసీ సెంటర్ను ఆకస్మిక తనిఖీ చేశారు. సెంటర్‌ను పారదర్శకంగా నిర్వహించాలి ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా చూసుకోవడం మాడల్ పి పి సి గా తీసుకోవడం జరుగుతుందని రైతు లందరికీ అన్నింటికీ సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ తనిఖీలు డిపిఎం వి. సారయ్య ,ఏ పీ ఎం సంతోష్ , సిసి యశోద పీపీసీ కమిటీ సభ్యులు, రైతులు హాజరయ్యారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

**-రక్షణ కమిటీ కన్వీనర్ టి లక్ష్మిపతి గౌడ్ -**

**జనోదయ, మందమర్రి, డిసెంబర్ 9:**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని రక్షణ కమిటీ కన్వీనర్ టి లక్ష్మిపతి గౌడ్ జిఎం (ఎస్టేట్) కార్పొరేట్ అన్నారు. మంగళవారం 56 వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులు ఏరియాలోని కె.కె ఓపెన్ కాస్ట్ గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందన్నారు.సంస్థ మనుగడ కోసం వందశాతం పనిగంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతు రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలన్నారు. సింగరేణి సంస్థ లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలోనే మొట్ట మొదటిగా ఏరియాలోని కేకే ఓసి గనిని ఒక షిఫ్ట్ మొత్తం మహిళా ఉద్యోగులతో నడిపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సింగరేణి సంస్థ ముందుకు వెళ్లాలంటే ప్రతి ఉద్యోగి నియమ, నిబద్ధత, కృషి అవసరమన్నారు. గనిలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురి అయినప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ కళాకారులు రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, తనిఖీ బృందం సభ్యులు బొల్లం శ్రీనివాస్ ఎస్ఓటు జిఎం సత్తుపల్లి ఏరియా, స్వీటీ వీరన్న, ఈఈ (ఈ అండ్ ఎం) సోలార్ కార్పొరేట్ జి లక్ష్మీ రాజు, ఎస్ఎస్ఓ, ఓ/ఓ జిఎం ఆర్జి -1, టి శంకర్ అడిషనల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) కార్పొరేట్ డాక్టర్ కే నాగేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ కేకే డిస్పెన్సరీ (ఫస్ట్ ఎయిడ్ మెంబెర్) పులిపాక అభిలాష్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ ఎండి వాసివుద్దీన్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఎలక్ట్రికల్ ఎండి రహీముద్దీన్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మెకానికల్ ప్రాజెక్టు ఇంజనీర్ వెంకట వంశీధర్, మేనేజర్ రామరాజు, సంక్షేమ అధికారి సందీప్, సీనియర్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.







## ఎన్టీపీసీని సందర్శించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



**జనోదయ , జైపూర్, డిసెంబర్ 09**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి జిఎం (ఎస్టిపిపి) ఎం నరసింహ రావు స్వాగతం పలికారు.ఈ సందర్శనలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు ఎస్టిపిపి లోపల ఉన్న సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేయడం జరిగింది. అలాగే మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని , మిథనాల్ ప్లాంటు ఏరియా స్టోర్స్ ను తనిఖీ చేయడం జరిగింది. అలాగే ఎస్టిపిపి లో ఉన్న సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ను కలసి ప్లాంటు సెక్యూరిటీ విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. అనంతరం సిఐఎస్ఎఫ్ కంట్రోల్ రూమ్, మెయిన్ గేటు, మెటీరియల్ గేటు లను తనిఖి చేసి ప్లాంటుకు వచ్చే మనుషులకు, వాహనాలకు గేటు పాస్ ఇచ్చే విధానాన్ని ,అక్కడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లాంటుకు మొదటి సారి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు విచ్చేసిన సందర్భంగా జిఎం (ఎస్టిపిపి) ఎం నరసింహ రావు వారిని సన్మానించి, మొక్కను బహుకరించారు.

# సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 9:**

సర్పంచ్ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సింగరేణి ఉద్యోగులకు స్పెషల్ ఎలక్షన్ లీవ్ లకు బదులు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని ఐఎన్టీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఏరియా జిఎం రాధాకృష్ణకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య మాట్లాడుతూ ఎలక్షన్ విధులు నిర్వహించే ఉద్యోగులకు స్పెషల్ ఎలక్షన్ లీవ్ ఇవ్వడం వలన సింగరేణి ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ ఎలక్షన్ లీవ్ కు బదులు ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని కల్పిస్తే ఓడి మాస్టర్లు సంవత్సర మాస్టర్లలో కలపడం జరుగుతుందని దానివలన అలవెన్సులు ఎక్కువ రావడమే కాకుండా ప్లేడే సౌకర్యం లభించే అవకాశం ఉం టుందన్నారు. ప్రోత్సాహకాలు, అంతర్గత అసెస్మెంట్ మార్కులకు లెక్కించబడతాయని, గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొన్న సింగరేణి ఉద్యోగులకు ఈ విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన గుర్తు చేశారు.సర్పంచ్ ఎన్నికల్లోనైనా ఉద్యోగులకు తగిన న్యాయం జరిగేలా యజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్, జాయింట్ సెక్రెటరీ జగన్నాథ చారిలు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపులపై ఉక్కుపాదం




**జనోదయ, జైపూర్,డిసెంబర్ 9**

జైపూర్ మండల్ రామారావు పేట గ్రామంలో పూదరి మల్లేష్ అనే వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ గారితో కలిసి రామారావు పేట గ్రామానికి వెళ్లి అతని ఇంట్లో తనిఖీ చేయగా అతని దగ్గర 16 కేఫ్ లైట్ బీర్లు, 12 కేఫ్ స్ట్రాంగ్ బీర్లు, 7 గ్రీన్ బీర్లు మరియు రాయల్ స్టాగ్ క్వార్టర్స్, మెక్ డాల్ బాటిల్స్ మరియు డీకే బాటిల్స్ మొత్తం కలిసి 11వేల రూపాయల విలువ చేసే మద్యాన్ని సీజ్ చేయడం జరిగింది. మరియు ఎన్నికల అమల్లో ఉన్న సమయంలో మద్యపానాన్ని అమ్మిన కుదరి మల్లేష్ పైన కేసు నమోదు చేయడం జరిగింది.

## కోడిమ్యాల మండలంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**జనోదయం ,ఆర్సీ చొప్పదండి :**

రాబోయే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం ఉదయం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్యాల సీఐ ఎన్.రవి నేతృత్వం వహించారు.ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు సిద్ధంగా ఉన్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడం ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.రాబోయే ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు.

### ఈసారి డిజిటల్ విధానంలో

# జనగణన..

### లోక్‌సభలో ప్రకటించిన కేంద్రం

దేశంలో జనాభా లెక్కల సేకరణ స్వరూపం ఈసారి పూర్తిగా మారపోనుంది. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా పేపర్ వాడకుండా డిజిటల్ విధానంలో జనాభా వివరాలను సేకరించబోతున్నారు. ఈ విషయాన్ని ఇవాళ లోక్‌సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వెల్లడించారు.డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు మొబైల్ యాప్‌లను, ఒక వెబ్ పోర్టల్‌ను అందు బాటులోకి తెచ్చింది. రెండు యాప్‌లలో ఒకటి జనాభా లెక్కలు సేకరించే వారి కోసం కాగా.. మరొకటి పౌరుల కోసం తయారు చేశారు. గతంలో జనాభా వివరాలు సేకరించాలంటే ఒక వ్యక్తి నుంచి 30 చొప్పున ప్రశ్నలు అడిగాల్సి వచ్చేంది. కానీ ఇప్పుడు ప్రశ్నలతో యాప్‌లను రూపొందించారు. జనగణకులు తమ యాప్‌లో పౌరుల వివరాలను ఎంట్రీ చేస్తారు.ఆసక్తి ఉన్న పౌరులు వారి కోసం సిద్ధం చేసిన యాప్ ద్వారా నేరుగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. పౌరులు నమోదు చేసుకున్న వివరాలను జనగణ కులు ఇంటికి వచ్చి పరిశీలిస్తారు. ఈ విధానం ద్వారా జనగణన కోసం ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం తప్పుతుంది. మన దేశంలో సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు ఓసారి జనాభా లెక్కలను సేకరిస్తారు. చివరిసారిగా 20 11లో జనగణన జరిగింది. కరోనా కారణంగా 2021లో జనగణన వాయిదా పడింది. ఈ క్రమంలో 2027లో జనగణనకు కేంద్రం సిద్ధమైంది.



# తొలి టీ20లో భారత్ రికార్డు విజయం

## హార్దిక్ ఆల్‌రౌండ్ షో..
### బౌలర్ల సమష్టి ప్రదర్శనతో సఫారీలు కుదేలు

**కటక్ :** సొంతగడ్డపై వచ్చే ఏడాది జరుగబోయే టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టు.. మెగా టోర్నీ ప్రయాణాన్ని ఘనవిజయంతో ఆరంభించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా.. 101 పరుగుల భారీ తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేసి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. బ్యాట్‌తో టాపార్డర్ నిరాశపరిచినా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 59 నాటౌట్, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. అతడి మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 175/6 స్కోరు చేసింది. ఛేదనలో దక్షిణాఫ్రికా.. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో 12.3 ఓవర్లలో 74 రన్స్‌కే తోకముడిచింది. అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్, అక్షర్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 ఈనెల 11న ముల్లాన్‌పూర్‌లో జరుగుతుంది.

#### హార్దిక్ ధనాధన్

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ పవర్ ప్లేలో చేసిన స్కోరిది. టెస్టు, వన్డే సారథి శుభ్‌మన్ గిల్ (4), టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12)తో పాటు స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ (17) తీవ్రంగా నిరాశపరిచారు. ఎంగిడి వరుస ఓవర్లలో షాకులివ్వడంతో టీమ్‌ఇండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఈ దశలో హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (26), అక్షర్ (23) కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 30 రన్స్ జోడించినా వేగంగా ఆడలేకపోయారు. అయితే 12వ ఓవర్లో తిలక్ ఔట్ అవడంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్.. ఆరంభం నుంచే సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మహారాజ్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లు బాదిన అతడు.. నోకియా బౌలింగ్‌లో రెండు బౌండరీలు కొట్టాడు. అక్షర్ నిష్క్రమించినా ఆఖర్లో దూబె (11), జితేశ్ శర్మ (10)తో కలిసి భారత్ కు భారీ స్కోరునందించాడు. సిపమ్ల ఓవర్లో అతడు 18 పరుగులు రాబట్టగా నోకియా ఆఖరి ఓవర్లోనూ 12 రన్స్ వచ్చాయి.







#### పెవిలియన్‌కు సఫారీల క్యూ

ఛేదనలో తొలి ఓవర్లోనే డికాక్ వికెట్ కోల్పోయిన సఫారీలు.. ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో డికాక్, స్టబ్స్‌ను ఔట్ చేసి సౌతాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలెట్టగా స్పిన్నర్లు అక్షర్ (2/7), వరుణ్ (2/19) రాకతో సఫారీ బ్యాటర్ల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఆరో ఓవర్లో బంతినందుకున్న అక్షర్.. తొలి బంతికే సఫారీ సారథి మార్క్రమ్ (14)ను బౌల్డ్ చేశాడు. మరుసటి ఓవర్లో మిల్లర్ (1)ను హార్దిక్ బోల్తా కొట్టించగా వరుణ్.. ఫెరీరా (5)ను పెవిలియన్‌కు పంపాడు. యాన్సెన్ (12)ను వరుణ్ పదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయగా బుమ్రా ఒకే ఓవర్లో బ్రెవిస్ (22), మహారాజ్‌ను ఔట్ చేసి సఫారీల ఓటమిని ఖరారుచేశాడు. దూబే 13వ ఓవర్లో సిపమ్ల (2)ను ఔట్ చేసి లాంఛనాన్ని పూర్తిచేశాడు.

# తెలంగాణ మట్టిలోనే చైతన్యం



- విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- నిరుపేదలకు సహాయం చేయడానికే ప్రాధాన్యం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో పెట్టుబడుల వెల్లువ..
- 2 రోజుల్లో 5.75 లక్షల కోట్లకు ఎంవోయూలు
- రెండోరోజు రూ.3.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యారన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**హైదరాబాద్, డిసెంబర్ 09:** తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యారన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టుబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

#### గ్లోబల్ సదస్సులో పెట్టుబడుల వెల్లువ..

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో రెండో రోజు కూడా పెట్టుబడులు వెల్లువెత్తాయి. రెండు రోజుల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో మొత్తంమీద రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. సదస్సులో తొలిరోజు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. రెండో రోజు ఏకంగా రూ.3.32 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం ఒప్పందాలు కుదరడం విశేషం.ఈ పెట్టుబడుల్లో సగానికి సగం వాటా హరిత ఇంధనానిదే. గ్రీన్ ఎనర్జీలో ఏకంగా రూ.2.99 లక్షల కోట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 1,61,250 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయా సంస్థలు ప్రభుత్వానికి నివేదించాయి. రూ.1,76,348 కోట్ల పెట్టుబడులకు 11 సంస్థలు తెలంగాణ జెన్‌కోతో ఒప్పందం చేసుకోగా.. టీజీరెడ్‌కోతో రూ.1,23,350 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 12 సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అలాగే, ఫార్మా, డేటా పార్కులు, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకొచ్చాయి. రాష్ట్రంలో ఏకంగా 10,120 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్ కేంద్రాలతోపాటు 3 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు పెట్టనున్నారు. ఈ పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే.. తెలంగాణ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

#### 44 గంటల ముందే
## ప్రచారం బంద్
### ఉల్లంఘిస్తే రెండేండ్ల జైలు
### రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం




**హైదరాబాద్, డిసెంబర్ 9:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్‌కు 44 గంటల ముందు నుంచే ఎన్నికల ప్రచారం నిలిపి వేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ఈసీ) స్పష్టం చేసింది. మూడు విడతల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి ప్రచారాన్ని ఎప్పుడు ముగించాలో పేర్కొంటూ ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరందు మంగళవారం ఆదేశాలను జారీచేశారు. తొలి విడతకు మంగళవారం సాయంత్రం 5.00 గంటలకు, రెండో విడతకు 12న సాయంత్రం 5.00 గంటలకు, తుది విడత 15న సాయంత్రం 5.00 గంటలకు అన్ని రకాల ప్రచారాలను బంద్ చేయాలని ఆదేశించారు. బహిరంగ సభలు నిర్వహించవద్దని, టీవీ చానళ్లు, రేడియో తదితర ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచార సామగ్రిని ప్రదర్శించడం లేదా ప్లే వంటివి చేయ వద్దని పేర్కొన్నారు. సంగీత కచేరీలు, నాటకాలు లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం నిషిద్ధమని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 214 (2) ప్రకారం.. రెండేండ్ల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు శిక్షలను విధించే అవకాశం ఉంటుందని ఎస్ఈసీ హెచ్చరించింది. పోటీచేసే అభ్యర్థులు, ప్రచార నిర్వాహకులు, ఎలక్ట్రానిక్ మీడియా ఇన్‌చార్జులు ఈ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని తెలిపారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 ..... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673